
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
మంగళవారం | 25 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4



# ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి జరుపుకోవాలి

**సేవ లాల్ జయంతి ఉత్సవాలకు పూర్తి సహాయ సహకారాలు**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరు**



2 లో...



## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా..

# రేవంత్ సర్కార్ ముందుకు

**మంచిర్యాల కాంగ్రెస్ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)*

తెలంగాణ రాష్ట్రం లో అభివృ ద్ధి, సంక్షేమమే లక్ష్యం గా కాం గ్రెస్ ప్రభుత్వం ముందుకు వె ళ్తుందని, అతితక్కువ కాలం లోనే రేవంత్ సర్కార్ ప్రజాద రణ పొందిందని, దీనిని బిజెపి, బిఆర్ ఎస్ పార్టీ లనేతలు జీర్ణించుకోలేక పోతున్నా రని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నా రు.నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో బాగంగా సోమవా రం మంచిర్యాల లో జరిగిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సభలో ఆమె ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రా ష్ట్రం లోనిరుద్యోగ సమస్యను పరిష్కారించడం లో అగ్రభాగా న నిలు స్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువకుల కు

మిగతా 2 లో...



# సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)*

ఆదిలాబాద్ రామ్ లీలా మైదా నంలో సోమవారం ఏర్పాటు చేసిన సంత్ సేవా లాల్ మహా రాజ్ జయంతి ఉత్సవాల్లో ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎ మ్మెల్యే పాయల్ శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్ చిత్ర పటా నికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం నిర్వహించి న సభలో వారు మాట్లాడారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ మ హారాజ్ చేసిన సేవలు మరు వలేని వని అన్నారు.బంజారా కులస్తుల సమ స్యలు పరిష్కా రానికి కృషి చేస్తామ న్నారు. సే వాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరిం చాలని పేర్కొన్నారు.



# బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం బిఆర్ఎస్ రహస్య మద్దతు

**10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ ప్రజల కోసం ఎం అభివృద్ధి చేసిందో చెప్పాలి**

**కాంట్రాక్టు ఉపాధ్యాయులు, లె క్చరర్, పంచాయతీ కార్యదర్శి ల, సమస్యలు సీఎం దృష్టికి**

**పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సభలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



2 లో..

## ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి జరుపుకోవాలి

### సేవ లాల్ జయంతి ఉత్సవాలకు పూర్తి సహాయ సహకారాలు

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### ఆదిలాబాద్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరు









**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)**

లంబాడాల ఆరాధ్య దైవం సం త్ సేవాలాల్ మహారాజ్ జ యంతి ఉత్సవాలను ప్రతి సం వత్సరం వివిధ తేదీలలో కా కుండా ఫిబ్రవరి 15 న జరుపుకోవాలని, అందుకు ప్రభుత్వా నికి సైతం నివేదిస్తానని, ఈ జ యంతి ఉత్సవాలకు పూర్తి సహాయ సహకారాలు అంది స్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. సోమ వారం ఆదిలాబాద్ పట్టణంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భం గా ముందుగా బంజారా సాం ప్రదాయం ప్రకారం భోగ్ సమర్పించారు. సేవలాల్ జయంతి ఉత్సవాలకు హాజరయిన ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ ని ఈ సందర్భంగా ఉత్సవ సమితి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహ రాజ్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని లంబాడీ తాండాలలో ఇంటింటికి ప్రచా రం చేసిన ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ్ సింగ్ మహరాజ్ ని బం జారా ధర్మ గురువు దేవి భక్త శేఖర్ మహరాజ్, మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఖానా పూర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జాన్సన్ నాయక్, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలవత్ లతో కలిసి సన్మానించారు. అనంత రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్స రం వివిధ తేదీల్లో కాకుండా వ చ్చే సంవత్సరం నుంచి కచ్చి తంగా ఫిబ్రవరి 15వ తేదీనే సేవాలాల్ జయంతి జరుపుకోవాలని, సమాజానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాల న్నా అందిస్తానని అన్నారు. హై దరాబాద్ నడిబొడ్డున బంజా రా భవన్ నిర్మించిన తొలి ము ఖ్యమంత్రి కేసీఆర్ కి ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అమర్ సింగ్ తిలా వత్, జోగు రామన్న, ఆయా పార్టీల నాయకులు, బంజారా సేవ సంఘ సభ్యులు పాల్గొన్నా రు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ సర్కార్ ముందుకు





(మొదటి పేజీ తరువాయి...)

ఆప ద్బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని అన్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బీ ఆర్ ఎస్ కుముక్కయ్యాయని అందుకే బిఆర్ ఎస్ పార్టీ తమ అభ్యర్థిని పోటీకి నిలబెట్ట లేద ని అన్నారు.ప్రజా సంక్షేమానికి కట్టుబడి పాలన పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పై విమర్శలు గు ప్పిస్తున్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు. బిజెపి 11 సంవత్సరాల్లో మీ గ్రామాల్లో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చింది? అని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదటి ఏడా దిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యో గాలు ఇచ్చిందని తెలిపారు. త్వరలో 14 వేలకు పైగా అంగన్వాడీ ఉద్యోగాలను భర్తీ చేయ బోతున్నామని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టబోతున్నామని పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వదు.. ఉపాధి మార్గాలు చూప దని ఆరోపించారు.బిజెపికి తె లిసిందల్లా విద్వేషాలు రెచ్చగొ ట్టడమే నని ఆమె పేర్కొన్నా రు. ప్రజల భావోద్వేగాలతో రా జకీయాలు చేసి బీజేపీ నేతలు పదవులు పొందుతారని ఆరో పించారు. ఇచ్చిన మాట ప్రకా రము 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని, ఇచ్చిన హామీ మేరకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలి పారు. మీరు ఆడబిడ్డలకు 1200 రూపాయలకు గ్యాస్ ఇస్తుంటే..ప్రజా ప్రభుత్వం ఆడ బిడ్డలకు 500 గ్యాస్ ఇస్తున్నా మని పేర్కొన్నారు. అభాగ్య లకు 11 ఏండ్లుగా నయాపైసా పెన్షన్ బిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచలేదని అన్నారు. రాష్ట్రా నికి ఆర్థిక చేయూత అందించ డంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ ము ఘోరంగా విఫలం అయిం దని ఆరోపించారు.మాటలతో మోసం చేయడమే బిజెపి నైజం అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఇంకా నాలుగు సంవత్సరాల గడువు ఉందని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తా మని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నా రు. యువత, ఉద్యోగ, మేధావులు ఆలోచించాలని సూచిం చారు.విద్యావేత్త నరేందర్ రెడ్డినీ కాంగ్రెస్ బల పరిచిందని, నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.మీ ఓటు ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

## బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం బిఆర్ఎస్ రహస్య మద్దతు

### 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ ప్రజల కోసం ఎం అభివృద్ధి చేసిందో చెప్పాలి

### కాంట్రాక్టు ఉపాధ్యాయులు, లె క్చరర్, పంచాయతీ కార్యదర్శి ల, సమస్యలు సీఎం దృష్టికి

### పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సభలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏ ర్పడిన అతికొద్ది కాలంలోనే ని రుద్యోగులకు ఉద్యోగాలు క ల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభు త్వానిదని ఖానాపూర్ నియో జకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమ వారం మంచిర్యాల జిల్లా కేం ద్రంలో జరిగిన పట్టభద్రుల ఆ త్మీయ సమ్మేళన సభలో ఆయ న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజలకు ఏం అభివృద్ధి చేసిం దో చెప్పాలని అన్నారు. బిజె పి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని పేర్కొన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపిం చుకోవడం కోసం బిఆర్ఎస్ రహస్యంగా కృషి చేస్తోందన్నా రు. బిఆర్ఎస్ పార్టీ తమ అ భ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికల బ రిలో ఎందుకు దింపలేదో ప్రజ లకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. పట్టభద్రులు గత 10 సంవత్స రాల పాలనను బేరిజు వేసు కొ ని నేడు రాష్ట్రంలో జరుగుతు న్న అభివృద్ధిని చూసి ఓటు వే యాలని తెలిపారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులు, లెక్చరర్, పంచాయతీ కార్యదర్శి లు ఎ దురుకుంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఖానాపూర్ నియోజక వర్గం నుండి అత్యధిక మెజారి టీ వస్తుందని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మం చి పేరు తేవాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)**

పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మం చి పేరు తీసుకురావాలని ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా అన్నారు.తాంసి మండ లం ఏఎచ్ ఎస్ బాలుర పాఠశా లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికా రి ఖి ఖుష్బూ గుప్తా ఆకస్మికం గా తనిఖీ చేశారు. సోమవారం తాంసి మం డలం ఏ ఎచ్ ఎస్ బాలురు పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీ చేసి, విద్యార్థుల హాజరు శాతాన్ని , మెనూ ప్రకా రం మధ్యాహ్నం భోజనంను పరిశీలించి నాణ్యత ప్రమాణా లు పాటించి భోజనం తయా రు చేయాలనీ ఆన్నారు. అనం తరం విద్యార్థులతో ఆమె మా ట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లా కు మంచి పేరు తేవాలని, అందుకు బాగా చదువుకోవాలని, ప్ర త్యేక తరగతులను సద్విని యోగం చేసుకోవాలని ఆన్నా రు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)**

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినో త్సవ వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని సేవా లాల్ మహారాజ్ చిత్ర ఫటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం సభలో పా ల్గొని ప్రసంగించారు. సేవాలాల్ మహారాజ్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయంలో అధికారికంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అలా గే ప్రభుత్వ సెలవుగా ప్రకటించి సేవలాల్ మహారాజ్ ఆధ్యాత్మి క గురు బోధనలు మరింత ప్రా చర్యం కల్పించేలా కృషి చేశార న్నారు. గిరిజనుల అభివృద్ధి తోపాటు గిరిజన వ్యవసాయ అంటే ప్రధాన అంశాలపై సేవా లాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు.

# సిమెంట్ ఇటుకల తయారీ కోసం మహిళా సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**–బోథ్ ఏపీఎం మాధవ్**

**బోథ్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించమన్న ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కావలసిన సిమెంట్ ఇటుకలు తయారీ కోసం స్వయం సహాయక సంఘాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు బోథ్ ఎపిఎం మాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోథ్ మండలానికి మూడు యూనిట్లు పెట్టుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క యూనిట్ ధర 18 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ 18 లక్షల రూపాయలను బ్యాంకు రుణంగా మహిళా సంఘాలకు అందిస్తారు అని చెప్పారు. ఆ మహిళా సంఘాల అందరి కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కావలసిన సిమెంట్ ఇటుకలను తయారు చేయవలసి ఉంటుంది. దరఖాస్తు చేసుకునే స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు ప్రతి నెల సక్రమంగా చెల్లించి ఉండాలి డిఫాల్ట్ ఉండకూడదు. వారి యొక్క సిబిల్ స్కోర్ సక్రమంగా ఉండాలి బ్యాంకులో నిర్వహించే లావాదేవీలు సక్రమంగా ఉండాలి పుస్తక నిర్వహణ ప్రతినెల సమావేశాలు పంచ సూత్రాలు పాటించే సంఘాలు ఉండాలి. చేయాలని ఇష్టం ఉండాలి. నన్ను మాత్రమే బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఎవరికైనా సందేహాలు ఉంటే బోథ్ ఏపీఎం మాధవ్ 9121102020 కు ఫోన్ చేసి సంప్రదించగలరు.బ్యాంకు ద్వారా ఈ రుణా లు కోసం దరఖాస్తు చేయవలసి ఉంటుంది. ఒక్క యూనిట్ స్థాపనకు 18 లక్షల రూపాయలు ఖర్చవుతుంది అని అంచనా ఆరు లక్షల రూపాయలతో ఇటుకలు తయారు చేసే మిషన్ కొనుగోలు చేయాలి. గ్రా మెటీరియల్ కోసం ఆరు లక్షల రూపాయలు. ఇటికల సరఫరా కోసం వాహనం అవసరమాగును దానికోసం కోసం ఆరు లక్షల రూపాయలు. ప్రతి మండలానికి మూడు యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కాబట్టి మండలంలో మంచి సంఘాలు ఉన్న సంఘ సభ్యులు తయారు చేయడానికి నైపుణ్యం ఉన్నవారు సంఘాల పనితీరు బాగున్నవారు ఈ యూనిట్ స్థాపన కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల మహిళా సమాఖ్య ఏపీఎం మాధవ్ మహిళలని కోరారు.



# ఢిల్లీలో విన్నవించినా గల్లీ సమస్య తీరలే..

**– చెన్నూరులో ఆగని పత్తి రైతుల ఆందోళనలు**

**– కొనుగోళ్లు నిలిపివేయడంతో మళ్ళీ రోడ్డెక్కిన రైతన్నలు**

**ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24 (చెన్నూరు)**

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు పత్తి కొనుగోళ్లు సజావుగా సాగించాలని ఢిల్లీలో కేంద్ర మంత్రికి విన్నవించినా చెన్నూరు రైతులు పత్తి అమ్ముకునేందుకు అడ్డంకులు తొలిగిపోవడం లేదు. తమ పత్తి కొనండి మహాప్రభో అంటూ సోమవారం రోజున రైతులు మళ్ళీ రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. ఎమ్మెల్యే, ఎంపీలు రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని పదే పదే ఆదేశిస్తున్నప్పటికి, సీసీఐ అధికారులు వారి ఆదేశాలను లెక్కచేయకుండా పత్తిమిల్లు నిర్వాహకులతో అనుకూలంగా వ్యవహారిస్తూ, పత్తి అమ్ముకోవడానికి వాహనాలతో పత్తిమిల్లు వద్దకు వస్తున్న రైతులను రోజుల తరబడి ఎదురుచూసేలా చేస్తూ వారి ఉసురు తీస్తుండగా, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నేడు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. రైతుల పట్ల అధికారులు వ్యవహారిస్తున్న తీరు సమంజసం కాదని, రోజుల తరబడి మిల్లు వద్ద పత్తి నిలిచిపోతే వాహనాల కిరాయి భారం పెరిగిపోతున్నాయని, తమపై నాయకులు అధికారులు మాటల్లోనే సవతి తల్లి ప్రేమ చూపెడుతున్నారే తప్ప తమ గోడు పట్టించుకోకుండా గోస పెడుతున్నారంటూ వారి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇవ్వగా, రైతులు ఆందోళన విరమించారు. అధికారుల అలసత్వం కారణంగానే పత్తి రైతులు రోడ్డెక్కే పరిస్థితులు నెలకొంటున్నాయని, ఇప్పటికైనా అధికారుల అలసత్వాన్ని వీడి పత్తి కొనుగోళ్లు సాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# జోరుగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సోమవారం రోజున జోరుగా కొన సాగించారు. నిర్మల్ జిల్లామార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనతో పాటు గ్రంథాలయాలపునరుద్ధరణ, విశ్వవిద్యాలయాల అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి తొలి ప్రాధాన్యతగా ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు బిట్లింగ్ రజనీకాంత్ ,అస్గర్, సిరాజుద్దీన్, బిర్కుల నర్సయ్య పాల్గొన్నారు.



# ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఓట్లు అడగండి

**శక్తి కేంద్రాల నేతలతోఎంపీ గోడం నగేష్**



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)**

మండలంలోని వివిధ గ్రామా ల్లో ఉన్న ఉపాధ్యాయ, పట్టభ ద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి ప్ర త్యేకంగా కలిసి బిజెపి అభ్యర్థు లకు ఓట్లు వేయాలని కోరాల ని, అందుకు కృషి చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ అన్నారు. గుడి హత్ నూరు మండల కేంద్రంలో ని సమావేశ మందిరంలో సో మ వారం 25 శక్తి కేంద్రాలు నే తలుతో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నా రు. వారికి ఎన్నికల వ్యూహాలు ఓటర్లను పార్టీ గురించి చెప్పవ లసిన కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పథంగి బ్రహ్మానం దం, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ స భ్యులు తాటిపెల్లి రాజు, నా యకులు షైలెందర్ వాఘ్మరే, వామన్ గిత్తే తదితరులు పా ల్గొన్నారు.

# పొన్కల్ శివాలయానికి హుండీని విరాళంగా ఇచ్చిన భక్తుడు



**మామడ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి)**

మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయానికి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ పొన్నా వెంకట రమణ రూ.35 వేల విలువగల హుండీని విరాళంగా అందజేశారు. గ్రామభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుధాకర్, నాగ దేవత ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగయ్య కు హుండీని సోమవారం అందజేశారు. వారితో పాటు మంగు లింగన్న యాదవ్, సిలివేరి రాజేశ్వర్,బెజ్జెంకి రాజశేఖర్, ద్యాగల అశోక్, నర్సయ్య మరియు భక్తులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఏమాజి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి)**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్ పరామర్శించారు. ఇటీవల తాండూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన కళావతి, మాదారం ఎంవికె 5 గ్రామానికి చెందిన కోట సాయి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరార్శించి ఓదార్చారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏమాజీ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

